క్లుప్తంగా...

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: 11 కేవీ బొల్లిగూడ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మైలారం స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బాలచిత్తారినగర్, బొల్లిగూడ, రాజలింగం కాలనీ ఫేస్ 1,2, మహాలక్ష్మీనగర్, అమ్మసాని వెంకట్‌రెడ్డికాలనీ, అంజయ్య ఎన్‌క్లేవ్, సూరజ్‌నగర్, టెలిఫోన్ కాలనీ, బాలాజీనగర్, లక్ష్మారెడ్డి కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అంతరాయానికి స్థానిక ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు జేఏసీ కార్యాచరణ సమావేశం

మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గ స్థానిక ఐక్య వేదిక కార్యాచరణ సమావేశం సోమవారం ఉదయం 9 గంటలకు గాం. దీపార్కు ఆవరణంలో నిర్వహించనున్నట్లు ఐక్యవేదిక ప్రతినిధి మండల రాధా కృష్ణయాదవ్ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం జరిగే కార్యక్రమానికి రాజకీయ పార్టీలకు అతీతంగా హాజరు కావాలని కోరారు.

నేడు నేషనల్ హైస్కూల్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

మల్కాజిగిరి:ఆర్‌కే నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నేషనల్ హైస్కూల్ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గోల్డెన్ జూబ్లీ టీచర్స్ అలూమ్నీ మీట్ జరుగుతుందన్నారు.

నేడు మాంసం దుకాణాల మూసివేత

బోడుప్పల్: గాంధీ జయంతి సందర్భంగా బోడుప్పల్, చెంగిచర్ల పరిధిలోని మాంసం దుకాణాలు, నాన్‌వెజ్ రెస్టారెంట్‌లను మూసివేయాలని బోడుప్పల్ కమిషనర్ జి. వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మాంస దుకాణాలు తెరిస్తే 2019 మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

రామంతాపూర్ : శ్రీరామకాలనీలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణానికి ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం టీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఎల్ఆర్ ట్రస్ట్ రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఈ మేరకు ట్రస్ట్ సభ్యులు టీఆర్ఎస్ నేతలు పాలకూరి శ్రీకాంత్‌గౌడ్, గంధం నాగేశ్వర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, విష్ణు, చంద్రయ్య, దామోదర్, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామచంద్రాచారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు



వెంకట్రావ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

రామంతాపూర్ : డివిజన్ బీజేపీ అధ్యక్షుడు, కార్పొరేటర్ బండారు శ్రీవాణి భర్త బండారు వెంకట్‌రావు జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



మందులు పంపిణీ చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

అల్వాల్: నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం మర్రి అరుంధతి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డితో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



చిలుకానగర్‌లో స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గీత ప్రవీణ్



సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ పోస్టల్ సిబ్బంది



మల్లికార్జునగర్‌లో పరిసరాలను శుభ్రం చేస్తున్న దృశ్యం

స్వచ్ఛతతోనే ఆరోగ్యవంతమైన సమాజం



ఉప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్వచ్ఛ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, అధికారులు



గాంధీపార్కులో కార్పొరేటర్ శ్రవణ్



దుర్గానగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

ఉప్పల్: స్వచ్ఛతతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన అధికారులు, కార్పొరేటర్లతో కలిసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్‌లలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్, డీఈ చందన, ఎస్ఎఫ్ఏ,సిఐఎస్ఎఫ్, ఉద్యోగులు, సురక్షిత్ సేవా చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు , హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

చిలుకానగర్‌లో..

కార్పొరేటర్ బన్నాలగీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో జీహెచ్ఎంసీ అధికారులు, సిఐఎస్ఎఫ్ జవాన్లు పాల్గొన్నారు. బ్యాంక్ కాలని, ఆదర్శనగర్, చిలుకానగర్ శివాలయం తదితర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

పోస్టల్ సిబ్బంది ఆధ్వర్యంలో..

ఉప్పల్ పోస్టల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సౌత్ ఈస్ట్ ఎస్ఎస్‌పి టిఏవి శర్మ, పోస్ట్‌మాస్టర్ జి. రవిందర్, డిప్యూటి సూపరిటెండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు.



హోమియోపతి కళాశాలలో శ్రమదానం చేస్తున్న కార్పొరేటర్ చేతన



స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



శ్రమదానంలో పాల్గొన్న డీఐజీ క్రాంతికుమార్

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నట్లు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన బోడుప్పల్ 16వ డివిజన్‌లో రూ.30లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, 15వ డివిజన్‌లోని రాజలింగం కాలనీ, మహాలక్ష్మీనగర్, సూరజ్‌నగర్, టెలిఫోన్ కాలనీలో రూ 1.56 కోట్లు, 4వ డివిజన్‌లో గ్రీన్‌సిటీ కాలనీ, శ్రీలక్ష్మీకాలనీలో రూ 68లక్షలు, 3వ డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో రూ 50 లక్షలు, 2వ డివిజన్ కనకదుర్గ కాలనీలో రూ 85లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత మూడు నెలలో రూ 30 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరలో మరికొన్ని డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం మిలాదున్‌నబి పండుగ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ సామల బుచ్చిరెడ్డి, కమిషనర్ జి. వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మగౌడ్, కొత్త చందర్‌గౌడ్, కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, చీరాల నర్సింహ్మా, నేతలు పులకండ్ల జంగారెడ్డి, గుర్రాల వెంకటేశ్‌యాదవ్, సిగురు రేణుక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఊరేగింపులో ఘర్షణ

- కత్తులతో దాడి
- నలుగురు యువకులకు గాయాలు



గాయపడిన అరుణ్ కుమార్

ఉప్పల్: రామంతాపూర్ గణేష్ నిమజ్జన శోభాయాత్రలో శనివారం అర్ధరాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో నలుగురు యువకులకు గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఓల్డ్ రా మంతాపూర్ ప్రాంతానికి చెందిన వినాయకుల శోభా యాత్ర శనివారం రాత్రి ప్రారంభమైంది. ఈ క్రమంలో ఒకరు ముందు మరొకరు వెనక వెళుతున్న క్రమంలో ఇరువర్గాల మధ్య గొడవ చేసుకోవడంతో అరుణ్ కుమార్ (21),వేణు అనే వ్యక్తులు వారిని సముదాయించేందుకు కొందరు వ్యక్తులు వీరిపై కత్తులతో దాడి చేశారు. ఈ ఘటనలో అరుణ్ కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. వేణుగోపాల్, నర్సింహ, ప్రశాంత్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుల వృత్తిదారుల సంక్షేమమే ధ్యేయం

మేడిపల్లి: కులవృత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం మేడిపల్లి లోని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. జంట కార్పొరేషన్ల మేయర్లు, జక్కా వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దర్గా దయార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీషతో కలిసి మంత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..కులవృత్తుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తుల వారికి ప్రత్యేక పథకాలను అందిస్తున్నారన్నారు.అనంతరం ఆలయం పక్కన స్థలంలో గది నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంద సంజీవ రెడ్డి, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, రాష్ట్ర మధన్ మోహన్, కుందా రాం గణేష్ చారి,ఆలయ కమిటి ప్రతినిధులు విశ్వబ్రాహ్మణ కుటుంభసభ్యులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి



మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: ఉప్పల్ నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రితో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవ చేయాలనే సంకల్పంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. విభేదాలకు తావు లేకుండా సమష్టిగా కృషి చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బంగారు తెలంగాణ సాధన దిశగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి అడుగుజాడల్లో నడిచి బీఆర్ఎస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఉద్యమ నాయకులతో పాటుగా పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. సమావేశంలో మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య పాల్గొన్నారు.

ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మారిస్తే సహించం

ఉప్పల్: ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రైవేట్ భవనంలోకి మార్చే నిర్ణయంపై అధికారులు మరోసారి ఆలోచించాలని ఉప్పల్ గ్రామ పెద్దలు అన్నారు. గతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి దాదాపుగా 2000 గజాల కు పైగా స్థలాన్ని కేటాయించారని దానిని మరుగున పడేసిన అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు లబ్ధి చేకూర్చేందుకు కార్యాలయాన్ని మార్చితే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలి



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు

అల్వాల్: రాష్ట్రంలో ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ మల్కాజిగిరి ఇన్‌చార్జి చంద్రమౌళి అన్నారు. ఆదివారం అల్వాల్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బీసీ డీలో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏ లోకి మార్చాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్‌లకు జనాభా ప్రతిపాదికన ఎమ్మెల్యే టికెట్‌లు కేటాయించాలని కోరారు. అనంతరం మచ్చబొల్లారం డివిజన్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు దశరథం, ప్రధాన కార్యదర్శి నరేష్, అల్వాల్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శిగా దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, వెంకటాపురం డివిజన్ అధ్యక్ష కార్యదర్శిగా దొడ్డి నరసింహ్మా, గిరివేని చిన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రొయ్యల క్రిష్ణమూర్తి, గురుమూర్తి అశోక్, శంకర్, ప్రసాద్, శీను, గంగాధర్, కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మున్సిపాలిటీని ఆదర్శంగా తీసుకోవాలి

మేడిపల్లి: స్వచ్ఛ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయడం అభినందనీయమని, తడి, పొడి చెత్తను ఇళ్ల వద్దనే 100శాతం వేరు చేస్తున్న పీర్జాదిగూడను ఇతర మున్సిపాలిటీలు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ డైరెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి చెరువు వద్ద స్వచ్ఛతా హీ సేవా(ఏక్ తారీక్ ఏక్ గంట ఏక్ సాత్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి పరిసర ప్రాంతాల్లోని రోడ్డు పక్కల గల చెత్తా చెదారాన్ని తొలగించారు. అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో నిర్మించిన సమీకృత వ్యర్థ పదార్థాల శుద్దీకరణ పార్కును, సమీకృత వైకుంఠధామాన్ని పమేలా సత్పతి సందర్శించారు. కార్యక్రమంలో కమిషనర్ ఇస్లావత్ నమ్యా, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



మల్లాపూర్‌లో..

మల్లాపూర్: మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని ఆదివారం మల్లాపూర్‌లోని జామా మజీద్‌లో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మౌలి సాబ్, ఎండీ ఉస్మాన్, ఫీరోజ్, అమ్జద్, మున్ను, హైదర్, ఫైజల్, నూమాన్, ఎండీ అబ్దుల్, జాబేర్ ఖాన్, మజీద్, ఎండీ తాహేర్, తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్‌లో..



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

రామంతాపూర్ : రామంతాపూర్ రోషన్ బాబా దర్గా వద్ద ఆదివారం నిర్వహించిన మిలాద్ నబీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరికె సుధాకర్, ఎం.డి.ముస్తాక్, ముస్లీం సోదరులు ఎం.డి.తోఫిక్, ఫయాజ్, సమీర్, నయీమ్, జక్రియా పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నేతలు

కాంగ్రెస్ పార్టీలో చేరిక

బోడుప్పల్: బోడుప్పల్‌కు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, బోడుప్పల్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. పార్టీ విజయానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు బొమ్మక్ రమేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవరకొండ వీరాచారి, తోటకూర అశోక్‌యాదవ్, కాంటెస్టెంట్ కార్పొరేటర్లు దుడ్డెల రాజు ముదిరాజ్, రాసాల కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

బ్రహ్మపురి కాలనీ నూతన కమిటీ ఎన్నిక

మల్లాపూర్: మల్లాపూర్ బ్రహ్మపురి కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షులు విశ్వ రూపచారి, ప్రధాన కార్యదర్శి యాకుబ్, కోశాధికారి భూపాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



నూతన కమిటీ సభ్యులతో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కుషాయిగూడ: సేవాబావంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పూర్వ జిల్లా డిస్ట్రిక్ 320 సి గవర్నర్ కె ఎస్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్‌రావునగర్ ఆధ్వర్యంలో ఆదివారం కుషాయిగూడలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య, కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా జీఎస్‌టీ కో ఆర్డినేటర్ మండా సురేష్‌కుమార్, మాకవరం శ్రీదేవి, దేవకృష్ణ, విజయ్‌కుమార్, వరప్రసాద్, చందన్‌రాజు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



'సాక్షి'లో ప్రచురితమైన కథనం (ఫైల్)

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ ప్రాతంలో వెంకటరమణ, సాయి ఐశ్వర్య కాలనీల్లో హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద వెలిసిన అక్రమ నిర్మాణాలపై 'ప్రమాదం..అయినా నిర్మాణం' శీర్షికన శనివారం 'సాక్షి' లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులు ఆదివారం అక్రమ కమర్షియల్ నిర్మాణాలను జేసీబీతో కూల్చివేశారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.